వార్త

Vaartha

బుధవారం 20, జనవరి 2010

# ఎస్ఆర్‌యులో 'పబ్లిక్ హెల్త్ మాస్టర్స్ ప్రోగ్రామ్' ప్రారంభం



ఎస్ఆర్‌యు ఛాన్స్‌లర్ వి.ఆర్.వెంకటాచలం, డాక్టర్ స్టీఫెన్ ఎం.షార్టెల్‌ను సన్మానిస్తున్న దృశ్యం, ప్రక్కన తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు చైర్మన్

చెన్నై, జనవరి 19 ప్రభాతవార్త

శ్రీరామచంద్రా విశ్వవిద్యాలయం అమెరికాలో గల బర్కిలీ కాలిఫోర్నియా యూనివర్సితో కలిసి పబ్లిక్ హెల్త్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ రెండేళ్ల నాలుగు సెమిస్టర్ల కోర్సును శ్రీ రామచంద్రా యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ ఇంజినీరింగ్, బర్కిలీ, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ స్కూల్ ఆఫ్ పబ్లిక్‌తో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పంద పత్రాలపై ఎస్ఆర్‌యు రీసెర్చ్ ప్రొ ఛాన్సలర్ డాక్టర్ ఎస్‌పి త్యాగరాజన్, యుఎస్ బర్కిలీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ స్టీఫెన్ ఎం.షార్టెల్‌లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షోర్‌టెల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాల్సి ఉందని అన్నారు. వాతావరణ మార్పులు, దీర్ఘకాలిక వ్యాధులు , అంటువ్యాధులు వంటివి మానవ జాతిని అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు. వీటన్నిటికీ ధీటుగా అత్యున్నత వైద్య ప్రమాణాలు , వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌పి త్యాగరాజన్ మాట్లాడుతూ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్‌లో ఎంపిహెచ్‌ప్రోగ్రాం ఏర్పాటు చేయడం భారతదేశంలో ప్రథమమని , వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఎస్ఆర్‌యు చాన్సలర్ విఆర్ వెంకటాచలం పాల్గొన్నారు. తమిళనాడు పొలు ్యషన్ కంట్రోలు బోర్డు చైర్మన్ బాల కృష్ణన్ అధ్యక్షోపన్యాసం చేశారు. వీరితో పాటు ఐసిఎం ఆర్, ఎపిడిమియోలజీ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్ హెడ్ డాక్టర్ లలిత్ కాంత్ , తమిళనాడు ఛీఫ్ ఇన్‌సె ్పక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎస్. రఘునాధన్ తదితరులు ప్రసంగించారు. ముందుగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రంగస్వామి స్వాగతోపన్యాసం చేశారు. డాక్టర్ కెవి సోమసుందరం వందన సమర్పణ చేశారు.